# కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న పల్లిపట్టు నాగరాజు



మాధవ్ కౌశిక్ నుంచి అవార్డు స్వీకరిస్తున్న పల్లిపట్టు నాగరాజు, పక్కన హిందీ రచయిత్రి మమతా కాళియా

ఈనాడు, దిల్లీ: కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారాన్ని కవి పల్లిపట్టు నాగరాజు అందుకున్నారు. దిల్లీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షుడు మాధవ్ కౌశిక్ చేతుల మీదుగా నాగరాజు అవార్డును అందుకున్నారు. అణగారిన, బడుగు రైతుల కష్టాలపై నాగరాజు రచించిన యాలై పూడ్చింది కవితా సంకలనం కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారానికి ఎంపికైంది. యువ పురస్కారం కింద తామ్ర ఫలకం, రూ.50 వేల నగదు, జ్ఞాపికను అందజేశారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం రాజగోపాలపురం గ్రామానికి చెందిన నాగరాజు తెలుగు సాహిత్యంలో పీజీ చేశారు. ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తున్నారు. తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగరాజు గతంలో పలు సాహిత్య సంస్థల నుంచి పురస్కారాలు అందుకున్నారు.